# కన్నీటిబొట్లు

శ్రీ యస్. వివేకానంద

> స్త్రీహృదయం అగాధమైనదే అయినా, కొన్ని సందర్భాల్లో అబల బేలయై తన వేదన-తను నమ్మిన వారికి నివేదిస్తుంది. అయితే, ఆమె వేదన ఎదుటి వారి సహాయాన్నీ సానుభూతినీ పొందటానికి వీల్లేనిదైతే?

చదివిన పుస్తకాన్ని జేబులో వుంచుతూ బరువుగా నిట్టూర్పు విడిచాడు ఆనంద్. ఏదో అవ్యక్తమైన బాధ అతన్ని ఆవరించిందని అతని ముఖ కవళికలద్వారా తెలుస్తోంది.

ఆలోచనల్తో నిండిన మనస్సుతో ఆఫీసుకు వెళ్లటం మనస్కరించక శలవు చీటీ పంపాడు. తీరని సమస్యను గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాను గదిలో బెడ్ మీద పడుకుని.

లోకం పలురకాలు. చేతికందిన అందాన్ని ఆరాధించటం చేతగాక అసూయతో ఈర్ష్యపడే వారు కొందరు. జీవిత భవిష్యత్‌ను వున్నత స్థాయిలో వూహించుకుని. ఆశలు ఫలించక జీవితం గాడితప్పి పెడదోవన నడుస్తున్నందుకు బాధ పడేవారు మరికొందరు.

రెండవ కోవకు చెందినవాడు ఆనంద్.

హైదారాబాద్‌లో యు. డి. గా పని చేస్తున్నాడు. ఉద్యోగరీత్యా పట్నంలో వుంటున్నా పై చదువుకు పోయేటందుకు అవకాశాలున్నా పరిస్థితులు అనుకూలించలేదు.

సంపాదనలో సగం ఇంటికి సంపాలి.

బాధ్యతను గురించి ఒంటరి జీవితం వెళ్లబుచ్చుతున్నాడు పెళ్ళి అయిన ఆనంద్.

చదువుకునే రోజులనుండి అతనిలో ఒక ప్రత్యేకత వుంది. కళా హృదయం కలవాడు ఉన్నతమైన ఆదర్శాలు గల వ్యక్తి! చూపరులచే ఇట్టే ఆకర్షింపబడే మృదు మధుర మంజుల భాషాధోరణి అతని అదృష్టానికి జోడింపు.

ఆనంద్ జీవితంలో వివాహం కావటం ఒక గొడ్డలిపెట్టు అతని ఆదర్శాలు. అభిరుచులు కేవలం ఎండమావుల్లాగా మిగిలిపోయాయి అప్పటినుండీ చీకటి ప్రవేశించిన అతని జీవితంలో యెప్పుడూ తీరని. ఆరని ఆలోచన. దాని వెనుక మరొకరితో చెప్పుకోలేని బాధ. మనోవ్యధ.

జీవితంలో యెంతో అసంతృప్తి. దాని వెనుక అంతులేని అగాధం. శారీరక మానసిక వ్యధ ఆనంద్‌ను కృంగదీసూ వచ్చింది

పెళ్ళి అవగానే భార్యయందు కలుగవలసిన వ్యామోహం, మమకారం అతనిలో కలుగలేదు భార్యను మనసారా ప్రేమించలేడు ఆమె కన్నీరు చూచి జాలిపడి ఓదార్చేవాడు కానీ, అనురాగాన్ని పెంచుకుని భార్యను ప్రేమించలేక పోయేవాడు.

దానికి కారణం, పెళ్ళి కాకముందే అతని హృదయం మరొకరికి అంకితమైంది కల్పనంటే చెప్పలేని అభిమానం అంతకు మించిన అవ్యాజమైన ప్రేమ ఆనంద్ హృదయంలో పెనవేసుకుంది.

ఇద్దరి అభిరుచులు, అభిప్రాయాలు ఒక్కటే ఒకరికొకరు దగ్గరవాలని ప్రయత్నించారు.

కొన్నాళ్ళకు మరొక నూతనవ్యక్తి కల్పన మీద అధికారం హస్తగతం చేసుకున్నాడని తెలిసి మూగబాధ ననుభవించాడు ఆనంద్.

బాంధవ్యం వున్నప్పటికీ అంతస్తులు ఇద్దరినీ వేరుచేశాయి

సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది.

ఆనంద్ పబ్లిక్ గార్డెన్సులో కొచ్చి ఓ మూలగా కూర్చున్నాడు ఉదయం కల్పన దగ్గర నుంచి వుత్తరం వచ్చినప్పటి నుంచీ మనస్సు గాయపడ్డది. ఆలోచనలు గతాన్ని త్రవ్వుతూ మరింత బాధపెడుతున్నాయి.

కల్పన విషయంలో ఇప్పుడు తనేమీ చెయ్యలేడు. ఆమె పరాధీన. అంతమాత్రాన ఆమెను గురించి ఆలోచించకుండా వుండలేకుండానూ వున్నాడు.

ఆనంద్ ఆలోచనలకు పర్యవసానం ఏమిటి?

సంసారంలో ఏది న్యాయం?

మనసు ఒకరికోసం తాపత్రియ పడుతుంటే, తనువు మరొకరి కర్పించి జీవితాన్ని తోసుకుపోవటమేనా న్యాయం? ఇన్ని వుద్రేకాలు, వూహాలు, ఆశలు, ఆశయాలు వూహించుకునే శక్తి మానవులకు యెందుకు భగవంతుడు కలుగచేశాడు? సృష్టిలో యెందుకిమిడ్చాడు.

జీవితం విలువ తెల్సుకుని, తీయని వూహాలు వూహించుకుని భావిజీవితానికి నందనవనాన్ని నేటిగా యెందుకు సృష్టించుకోనివ్వదీ లోకం? మనసులేని మనిషితో కాపురంచేస్తూ, యాంత్రికంగా జీవితం గడుపుకోమనేనా ఈసంఘం చెప్పేది!

గత స్మృతులు ఆనంద్ కళ్ళ ముందు మెదిలాయి మళ్ళీ కల్పన రూపం కళ్ళ ముందు మెదిలింది.

కల్పనలో ప్రత్యేక మయిన అందం అంతకు మించిన ఆకర్షణ వుంది.

అందని అందాన్ని స్వంతం చేసుకుని అనుభవించాలని ఆశపడ్డాడు ఆనంద్.

నిండు పున్నమి వెన్నెల జల్లు కురిపిస్తున్నది. నిర్మలమైన నీలాకాశంలో నక్షత్రాలు నలువైపులా క్రిక్కిరిసినయ్. మలయ పవనుడు వీణ స్రుతి మృదువుగా సవరిస్తున్నాడు.

బాబామీద వంటరిగా కూర్చున్న ఆనంద్ ఏదో ఆలోచిస్తున్నాడు వెనుక నుంచి అతని కళ్ళు మూశారెవరో....

ఎవరు?

సమాధానం లేదు.

ఎవరు? మళ్ళీ అడిగాడు.

నేనే మామయ్యా! నవ్వుతూ ప్రక్కనొచ్చి కూర్చుంది కల్పన.

(తరువాయి 29వ పేజీలో)

## కన్నీటి బొట్టు

(12వ పేజీ తరువాయి)

ఏమిటీ సాహసం కల్పనా ?

అదేమిటి మామయ్యా! తప్పా? అమాయకంగా అడిగింది.

నా దృష్టిలో తప్పు కాకపోవచ్చు కానీ. మనిద్దరిమధ్య వుండవలసిన చనువును పరిస్థితులు దూరం చేశాక, మనం ఒకరి కొకరం దగ్గరవాలని ప్రయత్నించడం. సమాజం దృష్టిలో నేరం! సంఘం దృష్టిలో తప్పు. కల్పనా! ఇప్పుడు నువ్వు పరాయి దానవు ఇప్పుడు నిన్నూ, నీ పరిస్థితినీ చూచి జాలిపడి సానుభూతి చూప గలను. అంతకు మించి నేనేమీ చేయలేను.

కొద్దిక్షణాలు ఇద్దరి మధ్య మాటల్లేవు.

పిట్టగోడ మీదున్న గులాబీ కుండీ దగ్గర కెళ్లి మౌనంగ నిల్చొని యెటో చూస్తోంది.

కల్పనా! కోపం వచ్చిందా ? దగ్గరగా వచ్చాడు. కల్పన సమాధానం ఇవ్వకపోవటం చూచి అక్కయ్య ఇంట్లో లేదా? అడిగాడు

పేరంటాని కెళ్ళింది. ముక్తసరిగా అంది

మరి.... బావ?

బజారునుండి రాలేదు.

సరే! నేనూ అట్లా బజారెళ్లొస్తాను

మామయ్యా! కల్పన కంఠం జీరపోయింది.

అదేమిటే.... ఏడుస్తున్నావా ? వెళ్ళబోయిన వాడల్లా దగ్గరగా వచ్చి లాలనగా అడిగాడు.

కల్పన నయన ద్వయము నుండి నీరు చెక్కిళ్ళ మీదకు జాలువారినై. తామరాకు మీద నన్నీర బిందువుల్లాగ వెన్నెల వెలుగుతో మెరుస్తున్నయి.

ఎందుకు నీలో నువ్వట్లా కుమిలిపోతావు ? నాతో చెప్పు! నీకు కాస్త మనశ్శాంతిగానైగా వుంటుంది

నీతోగాక మరెవ్వరితో చెప్పుకోగలను. నాగురించి జాలిపడేవారున్నారా అంటే అది నువ్వే! నీ మనసు నాకు తెలుసుకానీ భగవంతుడు మనిద్దరినీ వకరికొకరం కాకుండా చేసి బాధ పడమన్నాడు.

విచారించకు కల్పనా! అంతకుమించి ప్రస్తుతంలో మనం చేయగలిగిందేం లేదు! చెప్పు నీ బాధేమిటో నాతో చెప్పు!

ఇది వకనాటితో తీరే ఆవేదన కాదు. జీవితాంతం నాగుండె కోత ఇట్లా సాగవలసిందే! జీవితంలో నాకు ఏడుపు తప్ప మిగిలి దేమీ లేదు అందరి లాగే పుట్టి పెరిగాను ఊహ తెల్సిన నాటినుండే నాలో ఆశలను పెంచుకున్నాను తీయని కలలు కన్నాను. కానీ ఇప్పుడు నా జీవితం సంసారపు కడలి పుధృతానికి కొట్టుమిట్టాడుతోంది. ఎంత ఆలోచించినా మార్గం కన్పించదు ఎలాంటి సుఖానికీ నోచుకోలేదు. మనసు లేనిమనిషితో కాపురం చేస్తూ కేవలం శరీర సుఖంకోసం తనువు తాళి గట్టినవారి వాడిగిం చేస్తున్న దాన్నిప్పుడు ఈ విధంగా జీవించే కంటే చచ్చిపోయినా బావుండేది మామయ్యా ఒక్కసారిగ బావురు మంది కల్పన.

జరిగిందాన్ని గురించి బాధపడితే ప్రయోజనమేముంది ? నేను తెల్సుకోగలిందల్లా వక్కటే! మనిషై పుట్టిన వారెవ్వరూ భావి జీవితంలో యేదో బావుకుతిందామని. తీయని వూహాలలో తేలి. ఆశాసౌధాలు నిర్మించుకోవటం వారికై వారు త్రవ్వుకున్న గొయ్యిలాంటిది ఆ తర్వాత సుఖపడలేనందుకు

ఆశలు నెరవేరనందుకు ఆజన్మాంతం కుళ్లి నశించాల్సి వస్తుంది. అంతె కల్పనా అంతె ఆనంద్ కళ్ళు చెమ్మగిల్లాయి.

నీ మనసు నొప్పిస్తున్నందుకు క్షమించు మామయ్యా మనసులేని మనిషితో నేనిక కాపురం చెయ్యలేను. అయిష్టంతో కూడిన మారిమితో భర్తతో కాపురం చెయ్యగల ఓర్పు నాలో లేదు హృదయం వదిలి కల్పించి కేవలం శరీరాన్ని మరొకరి కమ్ముకుని. నా ఆశలను నాశనం చేసుకోలేను బానిసలా. భర్తకు దాస్యం చేయటం నాచేతగాదు

కల్పనా పోనీ నీ భర్త మనసు తెల్సుకునేందుకైనా నువ్వు ప్రయత్నించలేదా ?

ఆయన జీవితపు లోతులను. అభిరుచులను తెల్సుకుందామనే ఇన్నాళ్ళు ఓర్పు వహించాను ఆయనలో నేను చూడగలిగిందీ .. వారికి కావలసిందీ.... హృదయాన్ని మత్తెక్కించి కళ్ళు మూతలుపడేట్టు చేసే బ్రాందీ! అనుక్షణం విడువకుండా పెదాల మధ్యకు కావాల్సిన సిగరెట్టు! ఆపైన పశుప్రాయంగ భోగలాలసత్వానికి. కామదాహం తీర్చేందుకు ఒక విలాస వస్తువుగాగ అందుబాటులో వున్న నేను!- ఇవి వారికి కావలసింది అంతకు మించి హృదయం అక్కరలేదు ఎదుటివారి అభిప్రాయాలు. వుద్దేశ్యాలు అవసరంలేదు స్వతంత్రించి మాట్లాడితే అవయవాలలో అపశ్రుతి పలికిస్తారు. నే తెలుసుకో గలిగిందల్లా - .... భార్య కన్నా విలువైన డబ్బు. వారి జేబునిండా వుంటే ఆయనకు మరేమీ అక్కరలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే మామయ్యా.... ఇన్నాళ్ళ నేను యిస్తున్న విలువ. పదిమంది పెద్దల యెదుట వారు నామెడలో కట్టిన మాంగల్యానికి! కానీ.... వారుమాత్రం విలువకట్టేది.... నా దేహానికి ఇన్నిరోజులుగ యెంతో పవిత్రమైన దనుకుంటున్న మాంగల్యమే నా మెడకు వురితాడులా తయారయింది. అంటు బోరుమని ఏడ్చి ముఖాన్ని రెండుచేతుల మధ్య దాచుకుంది.

కల్పనను ఏవిధంగా ఓదార్చాలో అర్థం కాలేదు. ఆమెకు జరుగుతున్న అన్యాయానికి ఆప్తుడుగా ఆనంద్ చేయగలిగిందల్లా వక్క- వేడి కన్నీటి బొట్టు రాల్చగలగటమే!

కల్పనకు ఆనంద్ పరాయివాడు. ఏమీ కానివాడు. అందుచేత ఆమె హృదయాన్ని మరింత గాయపరచటం ఇష్టంలేక గబగబా మేడ మెట్లు దిగి క్రిందకు వెళ్ళిపోయాడు ఆనంద్.

భగవంతుడు యెంతటి దయామయుడో అంతటి నిర్దయుడు. కావాలనుకున్న వారికి అయినవారిని దూరంచేసి. అందులోనే హాయి వుందని తృప్తిపడమంటాడు.

పార్కులో జనం పల్చబడ్డారు.

రాత్రి తొమ్మిది గంటలు కావస్తోంది.

పబ్లిక్ గార్డెన్సులో కూర్చుని ఆలోచిస్తున్న ఆనంద్ ఆలోచనలకు అంతరాయం కలిగింది. పేలవంగా నవ్వాడు కల్పన తనకు వుత్తరం వ్రాసినప్పుడల్లా గతం జప్తి కొస్తూనే వుంటుంది.

బరువైన హృదయంతో బయల్దేరేడు ఆనంద్

---

కోర్టు ప్రకటనలు పంపువారు అక్షరములు విడివిడిగా వ్రాసి పంపగోర్తాము. 1వ తేదీ పత్రికలో ప్రచురింప వలసిన ప్రకటనలను 25వ తేదీ లోగా. 15వ తేదీ పత్రికలో ప్రకటింప వలసిన ప్రకటనలు 10వ తేదీ లోగా పంపగోర్తాము.

—ఎడిటర్.